ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల

5★★★ జిల్లా వార్తలు

సోమవారం 8 జూలై 2024

పోచమ్మకు బోనాలు 8
● జిల్లాలో ప్రారంభమైన సంబరాలు

ప్రతిపక్ష ఎమ్మెల్యేలను చేర్చుకోవడంపైనే సీఎం దృష్టి 8

ఆటపాటలతో బోధన



- అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం
- ముగిసిన అంగన్‌వాడీ టీచర్ల శిక్షణ
- చిన్నారులకు స్కూల్ యూనిఫాం, పుస్తకాలు
- ఆకట్టుకునే విధంగా విద్యాబోధన
- పర్యవేక్షించిన జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం
- జిల్లాలోని 587 అంగన్‌వాడీ కేంద్రాల్లో భారీ మార్పులు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

పోషకాహార కేంద్రాలుగా సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ సెంటర్‌ల బలోపేతంపై సర్కారు దృష్టి సారించింది. బుడిబుడి అడుగులు వేసే చిన్నారులకు ఆటాపాటలతో ఆకట్టుకునే విధంగా పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలలుగా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తోంది. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో 587 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం విధుల్లో ఉన్న 568 మంది అంగన్‌వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యను అందించే విధంగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లాలోని ప్రతీ టీచర్, పిల్లల సమగ్రాభివృద్ధిలో భాగంగా శారీరక, కండర, చలన అభివృద్ధి, భాషా, అక్షరాస్యత, సాంఘీక, భావోద్వేగ, నైతిక అభివృద్ధి, సాంస్కృతిక, రసాస్వాదన అభివృద్ధి, మేధో అభివృద్ధిని మెరుగుపర్చడానికి శిక్షణ ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని 16 బ్యాచ్‌లుగా విభజించి శిక్షణను అందించారు. ఆదివారం శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరంతరం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి పర్యవేక్షణలో రాష్ట్ర శిక్షణ సంస్థలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రెయినర్లు పూర్తి స్థాయిలో శిక్షణను అందించారు. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ విద్యను అందిస్తున్నా మెరుగైన విద్యాబోదన, వినూత్న పద్ధతిలో చిన్నారులకు విద్యను అందించే దిశగా మార్పులు చేశారు. అంగన్‌వాడీ టీచర్లకు అందించిన శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉందని భావిస్తున్నారు.

● చిన్నారులకు యూనిఫాం, పుస్తకాలు

జిల్లాలో 587 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అనుబంధ పోషకాహారంతోపాటు చిన్నారులకు శిక్షణ అందిస్తున్నారు. ప్రీస్కూల్‌లో భాగంగా జిల్లాలోని 17 వేల 138 మంది చిన్నారులకు యూనిఫాం, రంగు రంగుల బొమ్మలతో కూడిన పుస్తకాలను కూడా ఉచితంగా ఇస్తున్నారు. ప్రీస్కూల్‌లో భాగంగా చిన్నారులకు కార్పొరేట్ ప్లేస్కూల్ తరహాలో ప్ర త్యేక ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు ఎక్కువగా పంపించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

● పోషక కేంద్రాలుగా..

జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలు పోషక కేంద్రాలుగా సేవలు అందిస్తున్నాయి. అంగన్‌వాడీల ద్వారా నిత్యం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 40 వేల మంది లబ్ధి పొందుతున్నారు. ఆరోగ్య లక్ష్మీ పథకం ద్వారా 17138 మంది, ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు 2.5 కిలోల బాలామృతం ప్యాకెట్, 16 కోడిగుడ్లు టేక్ హోం రేషన్‌గా అందిస్తున్నారు. 4133 మంది గర్భిణులు, 2644 బాలింతలు, 3 నుంచి 6 సంవత్సరాల 15,195 పిల్లలకు ఒకపూట సంపూర్ణ భోజనం ప్రతీ రోజు కోడి గుడ్డు, పాలు, పప్పు కూరగాయలతోపాటు కుర్‌కురే వంటి స్నాక్స్ అందిస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, ఎదిగే పిల్లలకు పోషకాహార కేంద్రాలుగా మారాయి.

● అద్దె భవనాల్లో ఇబ్బందులు

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు ఆదర్శ ప్రాయంగా కొనసాగుతున్నా అద్దె భవనాల్లో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో 587 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 257 సొంత భవనాలు మాత్రమే ఉన్నాయి. 158 అద్దె భవనాల్లో కొనసాగుతుండగా 172 ప్రాథమిక పాఠశాల గదుల్లో నిర్వహిస్తున్నారు. సిరిసిల్ల ప్రాజెక్ట్ పరిధిలో 362 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 135 సొంత భవనాలు, 106 అద్దె భవనాలు, 121 ప్రాథమిక పాఠశాల గదుల్లో కొనసాగుతున్నాయి. వేములవాడ ప్రాజెక్ట్ పరిధిలో 225 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 122 సొంత భవనాలు, 52 అద్దె భవనాల్లో ఉన్నాయి. 51 ప్రభుత్వ పాఠశాల గదుల్లో కొనసాగుతున్నాయి. గతంలో సొంత భవన నిర్మాణాలు చేపట్టినా మధ్యలోనే నిలిచిపోయాయి.

● రిటైర్మెంట్‌పై అయోమయం

అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ ప్రక్షాళన చేసే దిశగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. మరోవైపు ఏప్రిల్ 30 నాటికి 65 సంవత్సరాలు నిండిన వారిని విధుల్లో నుంచి తొలగిస్తూ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి మెమో జారీ చేశారు. ఇప్పటికే 65 సంవత్సరాలు నిండినవారిలో 122 మందిని తొలగిస్తూ ఉత్తర్వులు వచ్చినా ఇతర అంగన్‌వాడీ కేంద్రాల్లోని వారికి కేటాయింపులు జరగలేదు. జిల్లాలో పదవీ విరమణలో 27 మంది టీచర్లు, 95 మంది ఆయాలు ఉన్నారు. ప్రభుత్వం కేవలం టీచరుకు రూ. లక్ష, సహాయకురాలికు రూ.50 వేల చొప్పున మాత్రమే పదవీ విరమణ బెనిఫిట్‌ను ప్రకటించడంపై నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఒక వైపు బలోపేతం జరుగుతున్నా క్రమంలో అంగన్‌వాడీల ఆందోళన కేంద్రాల నిర్వహణపై ప్రభావం చూపే అవకాశం ఉంది.



శిక్షణలో తయారు చేసిన చార్ట్‌లు

జిల్లాలో శిక్షణ పూర్తి

- పి.లక్ష్మీరాజం, జిల్లా సంక్షేమ అధికారి



జిల్లాలో 587 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 528 మంది టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ ఇచ్చాం. ప్రియదర్శిని, పూర్వ ప్రాథమిక విద్యాకర దీపిక పుస్తకాలను వెలువరించాం. వీటిపై ప్రతీ టీచరుకు మూడు రోజుల శిక్షణ అందించాం. అధునాతన డిజిటల్ సౌండ్ సిస్టమ్, రంగుల రంగుల చార్ట్‌లు అందించి ప్రకృతి సహాయంగా దొరికే వస్తువుల ద్వారా పిల్లలకు అభ్యాసన సామగ్రిని ఎలా అందించాలనే దానిపై శిక్షణ ఇచ్చాం. అంగన్‌వాడీ టీచర్లు శిక్షణపై సంతృప్తి చెందారు.

దుమాలలో వైద్య శిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఎల్లారెడ్డిపేట, జూలై 7: ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో ఆదివారం వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామంలో పంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుధ్య చర్యలు చేపట్టారు. వైద్యాధికారులు స్రవంతి, చిరంజీవి ఆధ్వర్యంలోని వైద్య సిబ్బంది స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 108 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి పరీక్షలు జరిపి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ జ్వర పీడితులను గుర్తించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విష జ్వరాలపై అవగాహన కల్పించారు. ప్రజలు భయాందోళన చెందకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరి డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. వైద్యులు స్రవంతి, చిరంజీవి, సీహెచ్‌వో సత్యనారాయణ, మోహన్, హెచ్‌ఏ నరేందర్, బాబు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వైద్య సేవలు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్, కలెక్టర్

వేములవాడ రూరల్/రుద్రంగి, జూలై 7: ప్రజల అందరికీ ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో రూ.కోటి 43 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి కలెక్టర్ సందీప్ కూమార్ ఝూతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సేవలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుద్రంగి ప్రజల చిరకాల కోరికైన ప్రభుత్వాస్పత్రి నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. దీంతో రుద్రంగి చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులందరికి రుణమాఫీ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నపు వడ్లకు బోనస్, ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. రుద్రంగి సెంటర్ లైటింగ్ మరమ్మతు కోసం రూ.16 లక్షలు మాంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించనున్నామని తెలిపారు. రుద్రంగిలో ఇందిరాచౌక్ నుంచి హనుమాన్ ఆలయం, అంబేద్కర్ చౌరస్తా వరకు త్వరలోనే రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఆనంతరం కలెక్టర్ సందీప్ కూమార్ ఝా మాట్లాడుతూ ఆరు నెలల్లో భవన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సుమన్ మోహన్‌రావు, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ప్యాక్స్ డైరెక్టర్స్ కెసిరెడ్డి నర్సరెడ్డి, మహేష్, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో నటరాజ్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూం జలపతి, గ్రామ అధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి, చెలుకల తిరుపతి, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్, పల్లి గంగాధర్, ఇప్ప మహేష్, తర్రె లింగం, సిరికొండ రవి, ద్యావల రవి, స్వర్గం పరంధామ్, సూర యాదయ్య, గంధం మనోజ్, పోగుల మహేష్, దర్న మల్లేశం, ఆర్మూర్ నర్సయ్య, పడాల శ్రీనివాస్, పూదరి మహిపాల్, ఎర్రం అరవింద్ పాల్గొన్నారు.

మెరుగైన వసతులు కల్పించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో రూ.16 లక్షలతో చేపట్టిన టాయిలెట్ల నిర్మాణానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా పలు ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ రకాల మరమ్మతు పనులు చేపట్టిందన్నారు. విద్యార్థులకు ఇప్పటికే పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశామన్నారు. పాఠశాల ఆవరణను కలెక్టర్‌తో పరిశీలించిన అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల న్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాఠశాల ఆవరణలో బ్లీచింగ్ చల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, నాయకులు కొమురయ్య ప్రవీణ్, పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

నాగారం చెరువు కాలువ పరిశీలన



కాలువను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, కలెక్టర్

రుద్రంగి, జూలై 7 : రుద్రంగి మండల కేంద్రం శివారులోని నాగారం చెరువుకు వెళ్లే ఎల్లంపల్లి కాలువను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కూమార్ ఝా ఆదివారం పరిశీలించారు. కాలువపైన బ్రిడ్జిల నిర్మాణం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాలువపైన ఐదు బ్రిడ్జిలు నిర్మించాలని రైతులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కూమార్ ఝాను కోరారు. స్పందించిన వారు వెంటనే రైతులతో కలిసి సూమారు మూడు కిలో మీటర్లు బైక్‌లపైన ప్రయాణం చేసి బ్రిడ్జిలు నిర్మించే ప్రాంతలను పరిశీలించారు. వానాకాలం తరువాత బ్రిడ్జిల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో నటరాజ్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, ప్యాక్స్ డైరెక్టర్ కెసిరెడ్డి నర్సరెడ్డి, చెలుకల తిరుపతి, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్, పల్లి గంగాదర్, ఇప్ప మహేష్, తర్రె లింగం, ద్యావల ర వి, స్వర్గం పరంధామ్, సూర యాదయ్య, పోగుల మహేష్, పూదరి మహిపాల్, ఎర్రం ఆరవింద్, దసారి గంగారాజం, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఎండిన చెట్లు



వెంకటాపూర్ శివారులో ఎండిన చెట్టు

ఎల్లారెడ్డిపేట, జూలై 7: ఎల్లారెడ్డిపేట మండలం పదిర, వెంకటాపూర్ గ్రామ శివారుల్లోని కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారి పక్కల ఎండిపోయిన చెట్లు ప్రమాదకరంగా మారాయి. ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. నిత్యం రద్దీగా ఉండే రహదారి పక్కనే మోడు వారిన చెట్లతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. గాలికి విరిగి మీద పడితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని ఎండిన చెట్లను తొలగించి ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరుతున్నారు.



పదిర శివారులో మోడువారిన చెట్టు

కల్లు తీసి.. అమ్మకు సమర్పించి



ఎల్లారెడ్డిపేట, జూలై 7: ఎల్లారెడ్డిపేట మండలం పదిరలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వన భోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుకా ఎల్లమ్మ ఆలయం ఎదుట తాటి చెట్టుపైకి పది మంది గీత కార్మికులు 15 అడుగుల ఎత్తు నుంచి కుండలో కల్లు తీసి కింద పెట్టకుండా అందుకున్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మ వారికి నైవేద్యం సమర్పించారు. గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు

వేములవాడ కల్చరల్, జూలై 7: వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్నారు. పార్వతీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అంతకుముందు స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు.

నేడు సిరిసిల్ల నియోజకవర్గంలో బండి సంజయ్ పర్యటన

సిరిసిల్ల రూరల్, జూలై 7: సిరిసిల్ల నియోజకవర్గంలో సోమవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పర్యటించనున్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల పట్టణంతోపాటు వీర్నపల్లి, ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాల్లో ఎంపీ నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల భూమిపూజ కార్యక్రమాలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలోని సాయినగర్ మున్నూరు కాపు సంఘం ప్రహరీ నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయించారని, ఆ పనులకు భూమిపూజ చేయనున్నారని తెలిపారు. వీర్నపల్లి మండలం శాంతినగర్‌లో ఎస్టీ కమ్యూనిటీ భవనానికి రూ.3 లక్షలు, వన్‌పల్లిలో కమ్యూనిటీ భవనానికి రూ.3 లక్షలు, ముస్తాబాద్ మండలం పోత్గల్‌లో మహిళా సంఘం భవనానికి రూ.3 లక్షలు, తంగళ్లపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం కమ్యూనిటీ భవనానికి రూ.3 లక్షల చొప్పున ఎంపీ నిధులు కేటాయించినట్లు వివరించారు. వాటి నిర్మాణాలకు బండి సంజయ్ భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తారని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



విద్యార్థినులను సన్మానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట, జూలై 7 : ప్రభుత్వ పాఠశాలల్లో కాంగ్రెస్ సర్కారు నాణ్యమైన విద్యను అందిస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సుద్దాల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి అక్షిత, లక్కం అక్షయ ప్రభుత్వ పాఠశాలలో చదివి ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. ఆయన నివాసంలో ఆదివారం విద్యార్థులను సన్మానించారు. పేద కుటుంబంలో పుట్టిన అక్షయ, అక్షిత ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం సంతోషకరమన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు పెద్దపీట వేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు కచ్చకాయల ఎల్లయ్య, బాల్‌రెడ్డి, నీరటి సంజీవ్, ఎర్రవెల్లి విజయ్, ఉప్పుల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

● రేపు చందుర్తికి రాక

చందుర్తి: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ మంగళవారం చందుర్తి మండల కేంద్రానికి రానున్నారు. మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.30.50 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించనున్నట్లు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ ఆదివారం ప్రకటనలో తెలిపారు.

నీట్‌పై బండి సంజయ్ స్పందించాలి

వీర్నపల్లి, జూలై 7 : నీట్ పేపర్ లీకేజ్‌పై బండి సంజయ్ స్పందించాలని, లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్ కుమార్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. గతంలో టీఎస్‌పీఎస్‌సీపై మాట్లాడిన బండి సంజయ్ ఇప్పుడు మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నీట్‌పై స్పందించాలన్నారు.

ఎన్టీపీసీలో దక్షిణ రీజియన్ స్పోర్ట్స్‌మీట్ ప్రారంభం

- క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఈడీ కేదార్ రంజన్



మార్చ్‌పాస్ట్ చేస్తున్న ఎన్టీపీసీ జట్లు

జ్యోతినగర్, జూలై 7: రామగుండం ఎన్టీపీసీలో ఆదివారం ఎన్టీపీసీ దక్షిణ రీజియన్ స్పోర్ట్స్ మీట్ (ఎస్‌ఆర్‌ఎస్‌ఎం) 2024 ఘనంగా ప్రారంభమైంది. పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని మహాత్మగాంధి స్టేడియంలో రామగుండం, తెలంగాణ ఎన్‌టిపిపి ఈడీ కేదార్ రంజన్ పాండు స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో దక్షిణ రీజియన్‌కు చెందిన రామగుండం, సింహాద్రి(విశాఖపట్నం) ఎన్టీపీసీ, కుడిగి ఎన్టీపీసీ (కర్నాటక), వల్లూర్(తమిళనాడు), ఎస్‌ఆర్‌హెచ్‌క్యూ(హైదరాబాద్) జట్లు పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా ఈడీ కేదార్ రంజన్ వివిధ జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడా జ్యోతిని వెలిగించి ఈనెల 10వరకు జరిగే పోటీలను లాంచనంగా ప్రారంభించారు. పురుషులకు క్రికెట్, మహిళా ఉద్యోగులకు బ్యాడ్మింటన్ ఈవెంట్లలో పోటీలు నిర్వహిస్తున్నారు. క్రికెట్ పోటీలు మహాత్మగాంధి స్టేడియంలో, బ్యాడ్మింటన్ పోటీలు స్పందన (సీనియర్ హాల్) ఇండోర్ స్టేడియంలో జరగుతున్నాయి. ఎన్టీపీసీ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరుగుతున్న స్పోర్ట్స్ మీట్ ప్రారంభ కార్యక్రమంలో దక్షిణ రీజియన్ హెచ్‌ఆర్ సీజీఎం పాణిగ్రహి, ఎన్‌బీసీ సభ్యుడు బాబర్ సలీంపాషా, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు చిన్మయి దాస్, స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు సంతోష్ తివారి, కార్యదర్శి భానేశ్వర్, గుర్తింపు కార్మిక సంగం అధ్యక్ష, కార్యదర్శులు యుగంధర్‌రావు, ఆరెపల్లి రాజేశ్వర్, ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

● **క్రీడలతో బహుళ ప్రయోజనాలు..**

క్రీడల వల్ల బహుళ ప్రయోజనాలున్నాయని, శారీరక, మానసిక ధారుఢ్యం పెంపొందుతుందని ఎన్టీపీసీ ఈడీ కేదార్ రంజన్ పాండు అన్నారు. దక్షిణ రీజియన్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రాంభించిన అనంతరం ఈడీ ప్రసంగిస్తూ ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తితో పాటు క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. కోవిడ్ కారణంగా నాలుగేళ్లుగా ఎస్‌ఆర్‌ఎస్‌ఎం పోటీలను నిర్వహించ లేకపోయామని, భవిష్యత్‌లో క్రీడా టోర్నమెంట్లను నిర్వహిస్తామన్నారు. ఉద్యోగులు క్రీడలపై ఆసక్తి కనబర్చాలని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు.

● **మొదటి మ్యాచ్‌లో రామగుండం గెలుపు..**

ఎస్‌ఆర్‌ఎస్‌ఎంలో భాగంగా మొదటి రోజు జరిగిన ప్రారంభ క్రికెట్ మ్యాచ్‌లో రావగుండం జట్టు కుడిగి ఎన్టీపీసీ జట్టుపై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన కుడిగి జట్టు నిర్ణీత 12 ఓవర్లలో9 వికెట్లు కోల్పోయి 78 పరుగులు మాత్రమే చేసింది. 79 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన రామగుండం జట్టు 9.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. రామగుండం బ్యాట్స్‌మెన్ వంశీ 19 బంతుల్లోనే 41 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కాగా, మహిళలకు జరిగిన బ్యాడ్మింటన్ పోటీలలో సింగిల్స్, డబుల్స్‌లో రామగుండం ప్లేయర్లు గెలుపొందారు.

ఆత్మహత్య సంఘటనలో ఐదుగురిపై కేసు నమోదు




శ్రీకాంత్‌రెడ్డి (ఫైల్)

ఓదెల, జూలై 7: మండలంలోని జీలకుంటలో వంగల శ్రీకాంత్‌రెడ్డి (36) ఆత్మహత్య సంఘటనలో ఆదివారం ఇదే గ్రామానికి చెందిన గొట్టే నాగరాజు, గొట్టే యశోద, గొట్టే స్రవంతి, దండు సదయ్య, రౌతు మనోజ్ క్రాంతివీర్‌పై ఆది వారం కేసు నమోదు చేశామని. పొత్కపల్లి ఎస్‌ఐ అశోక్‌రెడ్డి తెలిపారు. మృతుడి తల్లి వంగల సుజాత ఐదుగురు వ్యక్తులపై పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. జీలకుంటకు చెందిన గొట్టే నాగరాజు, గొట్టే యశోద, గొట్టే స్రవంతి, దండు సదయ్య , రౌతు మనోజ్ క్రాంతి వీర్ కలిసి సర్వే నంబర్ 400/బి/2 లోని 2.15ఎకరాల వ్యవసాయ భూమిని అక్రమంగా కబ్జా చేయాలని కుట్రలు చేశారన్నారు. దీంతో సుల్తానాబాద్ కోర్టులో కేసువేసి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకున్నామని, ఈ ఆర్డర్ వచ్చిన తరువాత కూడా తన కొడుకును బెదిరి స్తూ ఇష్టం వచ్చినట్లు చితకబాదారని సుజాత తెలిపింది. ఇకనుంచి భూమి కాడికి వస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడుతామని బెదిరించారని తెలిపారు. కొడుకుతో వ్యవసాయ పనులకు వెళ్లగా అక్కడ ఉన్నవారు తమవైపు చూస్తూ తీవ్రపదజాలంతో అవమానించారని, ఇది భరించలేక తన కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. చావుకు కారకులైనా వారిపై చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లి వంగల సుజాత ఫిర్యాదులో పేర్కొంది.

ప్రకృతిరమణీయం పాండవుల లొంక

- పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరుతున్న ప్రజలు



పాండవలొంక నుంచి పారే జలపాతం



బండలపై పాండవుల బొమ్మలు

కాల్వశ్రీరాంపూర్, జూలై 7: మండలంలోని జాఫర్‌ఖాన్‌పేట శివారులో ఉన్న పాండవుల లొంక వర్షాకాలంలో రామగిరికొండల నుంచి వచ్చే వర్షపునీరు పాండవలొంకలో జలపాతమై చూపరులను ఎంతో ఆకట్టుకుంటుంది. ఈ గుట్ట ప్రాంతంలో పాండవులు అరణ్యవాసం చేసినప్పుడు ఇక్కడే కొన్ని రోజులు నివాసమే ఏర్పాటు చేసుకొని ఉన్నట్లుగా పెద్దలు చెబుతుంటారు. అందుకే దీనిని పాండవలొంక అని పేరు వచ్చిందని చుట్టుపక్కల గ్రామస్థులు తెలుపుతున్నారు. పాండవ లొంకలో పాండవుల బొమ్మలతో పాటు ఆంజనేయ స్వామి విగ్రహం, జలపాతం, పచ్చని చెట్లతో వర్షాకాలంలో ఈ ప్రాంతమంతా ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. జాఫర్‌ఖాన్‌పేటకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పాండవలంక ప్రాంతానికి వెళ్లేందుకు రెండు కిలోమీటర్ల వరకు మట్టి రోడ్డు వేశారు. మరొక కిలో మీటర్ వెళ్లేందుకు దారి లేక కొండల ప్రాంతం నుంచే నడిచి పాండవులొంకకు పర్యాటకులు చేరుకుంటారు. పాండవ లొంకను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని 20సంవత్సరాలుగా ఆ ప్రాంతవాసులు సంబంధిత ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్నోసార్లు విన్నవించారు. విన్నపాలు కాగితాల వరకే పరిమితమయ్యాయని జాఫర్‌ఖాన్‌పేట, కునారం గ్రామస్తులు పేర్కొంటున్నారు. శ్రావణమాసంలో జాఫర్‌ఖాన్‌పేట, కూనారం గ్రామ ప్రజలు పాండవలొంకకు వనభోజనాలకు వెళుతుంటారు. రామగిరి కొండలనుంచి పారే నీరు జలపాతమై పాండవలంక నుంచి జారి పడుతుంటే ఆ జలపాతం కింద స్నానాలు చేస్తూ ఆనంద ఉత్సవాలతో పర్యాటకులు ఆ ప్రాంతంలో గడుపుతుంటారు. అటవీ ప్రాంతం నుంచి వచ్చే నీరు ఎన్నో వనమూలికలతో కలవడంతో సర్వరోగ నివారిణి ఆ నీరు అనుకొని చుట్టుపక్కల వారు ఆ నీటిని తెచ్చుకొని తాగుతుంటారు. పాండవలొంక ప్రాంతం వెన్నంపల్లి, జాఫర్‌ఖాన్‌పేట, కూనరం ఈ మూడు గ్రామాలకు దగ్గరగా ఉంటుంది. జాఫర్‌ఖాన్‌పేట నుంచే దారి ఉన్న కారణంగా పర్యాటకులు వర్షాకాలంలో ఈ ప్రాంతాన్ని సందర్శిస్తుంటారు. జాఫర్‌ఖాన్‌పేట గ్రామం నుంచి పాండవ లొంక ప్రాంతం వరకు రహదారిని నిర్మించి, ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతాన్ని సందర్శించిన పర్యాటకులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రభుత్వం కోరుతున్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకుల అరెస్ట్

పాలకుర్తి, జూలై 7: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కన్నాల టోల్ ప్లాజా వద్ద అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆదివారం బసంత్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. టోల్ ప్లాజా వద్ద స్థానిక పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన రామరావుపల్లి గ్రామానికి చెందిన రావుల నవీన్, గొల్లపెల్లి నరేంద్రలను తనిఖీ చేశారు. వారి వద్ద గంజాయి లభించినట్లు, వారు మహారాష్ట్ర ప్రాంతం నుంచి తీసుకువస్తునట్లు తెలిసిందని పోలీసులు తెలిపారు.

గంజాయి సరఫరా నిందితులపై కేసు

రామగిరి, జూలై 7: గంజాయి సరఫరా చేస్తూ పట్టుబడిన ఐదుగురు నిందితులను ఆదివారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు రామగిరి పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ సందీప్‌కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మండలంలోని లద్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఓసీపీ-2 వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా నాగేపల్లి గ్రామానికి చెందిన కొండవేన అనిల్, తన స్నేహితులు కొండపాక రవీకిరణ్, జాడి రాజేష్, ఎరుకల భాస్కర్, సుతారి శ్రీకాంత్ అనే వ్యక్తులు మోటర్ సైకిల్స్‌పై శనివారం నాగేపల్లి ఎక్స్‌రోడ్ వైపు గంజాయి విక్రయానికి వెళ్తుండగా పోలీసుల తనిఖీల్లో పట్టుపడినట్లు సీఐ తెలిపారు. వారి వాహనాలతో పాటు సెల్‌ఫోన్‌లను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల వద్ద పట్టుకున్న గంజాయి విలువ రూ. 75,000 వరకు ఉంటుందని అంచనా వేశారు. నిందితులపై కేసు నమోదు చేసి మంథని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మడం కానీ తాగడం చేసినట్లైయితే చర్యలు చేపడతామని సీఐ హెచ్చరించారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి



వేణు(ఫైల్)

పెద్దపల్లిటౌన్, జూలై 7: లారీ ఢీకొన్న ఘటనలో ఆదివారం ఓ వ్యక్తి మృతి చెందాడు. జిల్లా కేంద్రంలోని హన్మాన్‌నగర్‌కు చెందిన కాసనగొట్టు వేణు(50) ఎల్‌ఐసీ ఏజెంటుగా, మెడికల్ స్టోర్ నడుపు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం కమాన్‌పూర్ మండలం గుండారం వెళ్తుండగా మంథని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మంథని వైపు మలుపు తిప్పుతుండగా గోదావరిఖని నుంచి వస్తున్న బూడిద ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో వేణుకు తీవ్ర గాయాలు కాగా కరీంనగర్‌కు తరలించారు. అక్కడి ఆస్పత్రి వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. మృతుడు వేణు భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కొడుకులు సాయివిఘ్నేష్, అనీష్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం



శంకర్(ఫైల్)

సుల్తానాబాద్, జూలై 7: సుల్తానాబాద్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. సుల్తానాబాద్ సుభాష్‌నగర్‌కు చెందిన న్యాతరి శంకర్ (50) అనే వ్యక్తి కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆదివారం రాత్రి కూలీ పని చేసుకుని ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా యాదవనగర్ రైల్వేస్టేషన్ రోడ్డు వైపు వస్తున్న భారీ క్రేన్ ఢీకొంది. దాంతో శంకర్ అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడికి భార్య రజితతో పాటు కూతురు స్వప్న, కొడుకు శ్రీనివాస్ ఉన్నారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ప్రమాదం జరిగిన తీరు ఆరా తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ అస్పత్రికి తరలించారు.

కన్నుల పండవగా పెద్దమ్మ బోనాల జాతర





బోనాల శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు, బోనం ఎత్తుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల, జూలై 7: ఆషాడమాసం పురస్కరించుకోని పట్టణంలోని ముదిరాజు సంఘ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన పెద్దమ్మ బోనాల జాతర కన్నుల పండవగా సాగింది. పట్టణంలోని ముదిరాజు సంఘ సభ్యుల ఆద్వర్యంలో అయిలాపూర్ రోడ్డులోని పెద్దమ్మ దేవాలయంలో పోతరాజులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించంగా మహిళలు బోనాల నెత్తిన పెట్టుకోని శోభయాత్ర నిర్వహించారు. శోభయాత్ర పట్టణంలోని పలు వార్డుల నుండి శోభయాత్రగా అయిలాపూర్ రోడ్డు వద్దకు వచ్చిన బోనాలతో వచ్చిన మహిళలు సమూహంగా ఏర్పిడి పెద్దమ్మ దేవాలయం వరకు శోభయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో పోతరాజుల నృత్యాలు అకటుకున్నాయి. వర్షాలు విరివిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు ఆరోగ్యవంతుగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు పెద్దమ్మకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జు జువ్వాడి నర్సింగ రావులు వేరువేరుగా బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కాగా బోనాల జాతరతో అయిలపూర్ రోడ్డు పూర్తిగా సందండిగా మారింది. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘ నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పట్టణంలోని కొంగు బంగారంగా కొలిచిన వారి కోరికలు తీర్చే పెద్దమ్మతల్లిగా పేరుగాంచిన ఆలయం బోనాల జాతరను ముదిరాజ్‌లు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆలయంలోని అమ్మవారిని ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకోని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులు భక్తి శ్రద్ధలతో బోనం తయారు చేశారు. బోనంను నెత్తిన ఎత్తుకోని డప్పుచప్పుల మధ్య పెద్ద సంఖ్యలో భక్తులు ఊరేగింపుగా మంగళహారతులతో పెద్దమ్మతల్లి ఆలయంకు బయులు దేరారు. బోనంతో భక్తులు ఆలయం చుట్టు ప్రదిక్షణాలు చేసి సమర్పించుకోని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్బంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావులు బోనం నెత్తిన ఎత్తుకొన్ని భక్తులతో ఊరేగింపులో పాల్గొన్నారు. అమ్మ వారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ కుల సంఘం సభ్యులు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

● ఘనంగా పోచమ్మ బోనాలు..

కోరుట్ల రూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో ఆధివారం పోచమ్మ బోనాల జాతర ఘనంగా జరిగింది. గంగపుత్రలు చేప వల, ద్యావతి రాజులు పోతరాజుల విన్యాసాలు డప్పు చపుల్ల మధ్య బోనాల శోభయాత్ర గ్రామస్తులు జరిపారు. గ్రామంలోని పురవీదుల గుండా బోనాల శోభయాత్రను మహిళలు నిర్వహించంగా పోతరాజుల నృత్యాలు అకట్టుకున్నాయి. గ్రామ శివారులోని పోచమ్మ దేవాలయం వరకు మహిళలు బోనాల శోభయాత్ర నిర్వహించి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు విరివిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం వనబోజన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్: సిరిసిల్ల అర్బన్ పరిధిలోని రగుడు గ్రామంలో ఆదివారం అన్నీ కుల సంఘాల ఆద్వర్యంలో పోచమ్మ బోనాలతో పాటు వనభోజనాలు చేపట్టారు. అషాడం అరంభం కావడంతో గ్రామంలోని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నీ కుల సంఘాల ఆద్వర్యంలో ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలతో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా గ్రామంలోని పోచమ్మ ఆలయానికి వెళ్లి బోనాలతో నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించి ఈ వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవాలంటూ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోచవేని సత్యఎల్లయ్యతో పాటు అన్నీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మెట్‌పల్లిలో బోనాలతో మహిళలు



బోనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

వైభవంగా జగన్నాథ రథయాత్ర



రథయాత్రలో స్వామి వారి హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లి, జూలై, 7: పట్టణంలో హరే రామా హరే కృష్ణ నామశారంతో జగన్నాథ రథయాత్ర వైభవంగా జరిగింది. ఆదివారం పట్టణంలోని కీర్తి ఫంక్షన్ హాల్ వద్ద రథంలో బలరాముడు, సుభద్రదేవి, జగన్నాథ ఉత్సవమూర్తులను ఏర్పాటు చేసిన కృష్ణం వందే జగద్గురుం పెద్దాపూర్ ఇస్కాన్ భక్తులు రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని అయ్యప్ప టెంపులు మీదుగా పోలీసుస్టేషన్, కొత్తబస్టాడ్, పాత బస్టాండ్, రాజకళమందిర్, ఏఎమ్‌సీ మార్కెట్, బస్‌డిపో మీదుగా వెంకట్ రెడ్డి వరకు రథయాత్ర కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు. పట్టణంలోని పురవీధులన్ని సర్వాంగా సుందరంగా ముస్తాబు చేస్తూ అందమైన ముగ్గులు వేశారు. రథయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మరె రామా హరే కృష్ణ అంటూ తాడును లాగుతూ ముందుకు సాగారు. ఈ సందర్బంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి హారతీ స్వీకరించారు. అనంతరం యాత్రలో పాల్గొని పురవీధులను శుభ్రం చేశారు. అదే విధంగా కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు. స్వామి వారి సంకీర్తనం, ప్రవచణం, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య మంగళ హారతిలతో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులతో వారు కలిసి రథయాత్రాన్ని లాగుతూ ముందుకు సాగారు. అనంతరం భక్తుకలు అన్న ప్రసాదం అందజేశారు. యాత్ర విజయవంతంగా జరగడానికి మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, ఇస్కాన్ నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.



రథయాత్రలో పాల్గొన్న భక్తులు

తాడిచెట్టు పైనుంచి పడి
గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డిపేట, జూలై 7: తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు కింద పడి గీతా కార్మికుడు పొన్నం దేవరాజ్ గౌడ్ తీవ్ర గాయాల పాలైన సంఘటన ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లో ఆదివారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు.. గ్రామంలోని దేవరాజుగౌడ్ గీతా కార్మిక వృత్తిలో కొనసాగుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజులాగే కల్లు తీసేందుకు గ్రామ శివారులోని తాటి చెట్ల వద్దకు వెళ్లాడు. చెట్టు పైకెక్కి తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. అక్కడే ఉన్న పలువురు గీత కార్మికులు తీవ్ర గాయాల పాలైన దేవరాజుగౌడ్‌ను సిరిసిల్ల లోని ఆసుపత్రికి తరలించారు. అతని ఎడమకాలు విరిగిపోయింది. కాగా దేవరాజ్ గౌడ్ కు మెరుగైన వైద్యం అందించడంతోపాటు ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీతా కార్మిక సంఘం నాయకులు మల్లేష్, సతీష్, కృష్ణ స్వామి ఎల్లయ్య, దేవయ్య, ప్రభాకర్ లు కోరారు.

ద్విచక్రవాహనంతో పరారీ..
పట్టుకున్న యువకులు

మల్యాల, జూలై 7: పంట చేల వద్ద నిలిపిన ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తి తీసుకొని పరారీ కావడంతో యువకులు వెంబండించి పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మండలంలోని ముత్యంపేటకు చెందిన శ్రీనివాస్‌రావు అనే రైతు మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలో పంట చేల వద్ద తన ద్విచక్రవాహనంను నిలుపగా ఓ వ్యక్తి దాన్ని తీసుకొని జగిత్యాల వైపు వెళ్లాడు. మల్యాల క్రాస్ రోడ్డు వద్ద వాహనాన్ని గుర్తుపట్టిన కొందరు యువకులు వెంబడించారు. అయితే అతివేగంతో వెతుతుండడం వల్ల అదుపుతప్పి పడిపోవడంతో నూకపల్లి స్టేజి వద్ద వాహనంతో పాటు సదరు వ్యక్తి పట్టుబడ్డాడు. దీంతో అతన్ని పోలీసులకు అప్పగించారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ ప్రాంత వాసిగా ఆ వ్యక్తి తన వివరాలు తెలిపాడు.

ఎస్సారెస్పీలోకి 2,315 క్యూసెక్కుల నీరు

జగిత్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఆదివారం వరద నీరు వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో పాటు, బాబ్లీ గేట్లు ఎత్తివేయడంతో ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి 2,315 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వాటర్ వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 90.323 సామర్థ్యానికి గానూ ప్రస్తుతం 11.702 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా మిషన్ భగీరథ అవసరాలకు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 479 క్యూసెక్కుల నీటిని వదిలారు. ఇదిలా ఉండగా జూన్ 1వ తేది నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 5.680 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది.

వరదకాలువకు మరమ్మతులు కరువు

● కోతలకు గురవుతున్న కాలువ ● బ్రిడ్జిలపై ప్రమాదకరంగా గోతులు ● పొంచి ఉన్న ప్రమాదం.. పట్టని అధికారులు



ముత్యంపేట శివారులో వంతెనపై ప్రమాదకర గోతులు



రామన్నపేట శివారులో కాలువలో వేసిన ఇసుక మేటలు

మల్యాల, జూలై 7: వరదకాలువ మరమ్మతులకు నోచుకోవడం లేదు. కాలువ పక్కల కోతలకు గురవుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. కాలువపై రాకపోకలకు ఏర్పాటు చేసిన బ్రిడ్జిలపై ప్రమాదకరంగా గోతులు ఏర్పడి ప్రమాదాలు జరుగడమే కాకుండా బ్రిడ్జిలకు ప్రమాదం పొంచి ఉన్నా నిర్లక్ష్యం వహించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని రాంపూర్ నుంచి సర్వాపూర్ వరకు దాదాపు 10 కిలోమీటర్లకు పైగా వరద కాలువ ఉండగా రామన్నపేట, నూకపల్లి, మల్యాల, ముత్యంపేట, సర్వాపూర్ తదితర గ్రామాల వద్ద కాలువ వర్షపు నీటికి కోతలకు గురైంది. కోతలకు గురి కావడంతో పెద్ద గోతులు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. నూకపల్లి శివారులో గతంలో పెద్ద ఎత్తున కోతకు గురి కావడంతో అధికారులు తాత్కలిక మరమ్మతులు చేపట్టిన్నప్పటికీ మిగితా చోట్ల ఎలాంటి మరమ్మతులు చేయలేదు. దీంతో రామన్నపేట, మల్యాల శివారులో కోతలకు గురైన చోట కాలువలో ఇసుక కుప్పలు ఏర్పడ్డాయి. కాగ వర్షాకాలంలో నూకపల్లి శివారులో గ్రామం పక్కనే కాలువ ఉండడంతో గ్రామంలోని నీరు కాలువలోకి వెళ్లడం, కాలువ పొంగడంతో గ్రామస్తులు ప్రతి ఏటా బిక్కుబిక్కుమంటున్నారు. అయిన అక్కడ కాలువను పూడ్చివేసే చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్థులు మండిపడుతున్నారు.

● బ్రిడ్జిలపై ప్రమాదకర గోతులు..

వరదకాలుపై గత బ్రిడ్జిలపై ప్రమాదకరంగా గోతులు ఏర్పడ్డాయి. రామన్నపేట, మల్యాల, ముత్యంపేట, సర్వాపూర్ గ్రామాల వద్ద కాలువ వంతెనల వద్ద ప్రమాదకరంగా గోతులు ఏర్పడ్డాయి. వర్షపు నీరు వెళ్లకుండా వ్యర్థాలు నిండిపోవడంతో వంతెనపైనే నీరు నిలుస్తున్నాయి. దీంతో వంతెనపై గోతులు ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కనీస మరమ్మతులు చేయకపోవడం, బ్రిడ్జిలపై కంకర, స్టీలు తేలి ద్విచక్రవాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మరమ్మతు చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు కూడా చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

వేములవాడ నుంచి
అరుణాచల క్షేత్రానికి లగ్జరీ బస్సు

భగత్‌నగర్, జూలై 7: వేములవాడ నుంచి తమిళనాడులోని అరుణాచల క్షేత్రానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎన్.సుచరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21న గురుపౌర్ణమిని పురస్కరించుకొని 19వ తేదీ రాత్రి 8 గంటలకు వేములవాడలో బయలుదేరిన బస్సు 9 గంటలకు కరీంనగర్ చేరుకుంటుందన్నారు. కరీంనగర్ నుంచి అరుణాచల క్షేత్రానికి వెళ్లే దారిలో కాణిపాకం వరసిద్ది వినాయక దేవస్థానం, తమిళనాడులోని వేలూర్ శ్రీ మహాలక్ష్మి టెంపులు గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. 20న శనివారం రాత్రి అరుణాచల క్షేత్రానికి చేరుకుంటుందన్నారు. అరుణాచల గిరి ప్రదక్షిన దర్శనం అనంతరం 21న సాయంత్రం 5 గంటలకు బయలుదేరి తిరుగు ప్రయాణంలో గద్వాల అలంపూర్‌లోని జోగు లాంబ దేవస్థానం మీదుగా 22వ తేదీ ఈసాయంత్రం 6 గంటలకు కరీంనగర్ నుంచి వేములవాడ చేరుతుందన్నారు. ఈ ప్రత్యేక బస్సులో పెద్దలకు 4,500 రూపాయలు, పిల్లలకు 3800 రూపాయల ఛార్జీలు వసూలు చేస్తారన్నారు. ముందస్తు రిజర్వేషన్ కోసం ఆర్టీసీ వెబ్‌సైట్‌లో సర్వీసు నంబర్ 75555ను ఎంపిక చేసుకుని ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలన్నారు.

అలుగునూర్‌లో దొంగల బీభత్సం

- ఓ ఇంట్లో, ఆలయంలో దొంగతనం
- బంగారం, నగదు అపహరణ



ఆధారాలను సేకరిస్తున్న క్లూస్ టీం

తిమ్మాపూర్, జూలై 7: మండలంలోని అలుగునూర్‌లో దొంగలు బీభత్సం సృష్టించారు. రాజీవ్ రహదారికి సమీపంలో ఉన్న ఓ ఇంట్లో, ఎల్లమ్మ ఆలయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఎల్ఎండీ ఎస్ఐ చేరాలు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అలుగునూర్‌లోని సింగిరెడ్డి అనంతరెడ్డి ఆదివారం మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి బంధువుల ఇంట్లో ఫంక్షన్‌కి వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళంతో పాటు ఇంట్లో ఉన్న బీరువ పగలగొట్టి ఉన్నట్లు గమనించి ఎల్ఎండీ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎల్ఎండీ ఎస్సై చేరాలు, క్లూస్ టీం సహకారంతో దర్యాప్తు చేశారు. ఇంట్లో నుంచి ఐదు తులాల బంగారం, 23వేల నగదు చోరీకి గురైంది. అదేవిధంగా అలుగునూర్‌లోని ఎల్లమ్మ ఆలయంలో అర్ధరాత్రి ఓ దొంగ ఆలయంలోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డట్టు గుర్తించారు. ఆలయం ద్వారాలు తాళాలు పగళగొట్టి ఉండటంతో అనుమానం రాగా లోనికి వెళ్లి పరిశీలించగా ఆలయంలో ఉండే హుండీని పగల గొట్టి ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. దొంగతానానికి సంబంధించి సీసీ ఫుటేజ్‌లో ఒక వ్యక్తి ఆలయం తాళాలు పగలగొట్టి ఆలయంలోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డట్లు గుర్తించారు. ఆలయంలో మూడు గ్రాముల బంగారం, ఐదు వేల రూపాయలు చోరీ జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు ఎల్ఎండీ ఎస్సై చేరాలు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


నిర్మించారు.. నిర్లక్ష్యంగా వదిలేశారు

- మినీట్యాంక్ బండ్‌కు నిర్వహణ కరువు

చొప్పదండి, జూలై 7: నియోజకవర్గానికి ఒక మినిట్యాంక్ బండ్‌ను నిర్మించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా చొప్పదండిలో కోట్లాది రూపాయలతో చేపట్టిన మినిట్యాంక్ బండ్ నిర్లక్ష్యానికి గురవుతోంది. 2017లో రాష్ట్రప్రభుత్వం చొప్పదండి నియోజకవర్గ కేంద్రానికి ఒక మినీట్యాంక్ బండ్‌ను మంజూరు చేసింది. చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో నిర్మించాల్సిన మినీట్యాంక్‌బండ్‌ను రేవెల్లిలో పనులు చేపట్టారు. మిషన్ కాకతీయలో భాగంగా చెరువును మినీట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దారు. రాజకీయ కారణాల కారణంగా నియోజకవర్గ కేంద్రమైన చొప్పదండిలోని కుడి చెరువును కాదని రెవెల్లి పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా ప్రకటించి అభివృద్ధి చేశారు. మండలంలోని రెవెల్లిలో పెద్ద చెరువును 2017లో ఆరు కోట్ల 55 లక్షలతో మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేశారు. ఈ నిధులతో చెరువులోని పూడిక మట్టిని తొలగించి కట్టను బలపరిచారు. కట్టపై రెయిలింగ్, ఫుట్‌పాత్, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేశారు. పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దారు. ఆ తర్వాత నిర్వాహణ మరిచారు. ప్రస్తుతం మినీ ట్యాంక్ బండ్ రూపు కోల్పోయింది. రెయిలింగ్ మొత్తం తుప్పు పట్టిపోగా, వాకింగ్ ట్రాక్ పగుళ్లు ఏర్పడ్డాయి. పిచ్చిమొక్కలు పెరిగి నడవలేని పరిస్థితి ఏర్పడింది. చెరువు కట్ట వర్షాలకు కోతకు గురికాగా ఆరేళ్లగా ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. మినీట్యాంక్ బండ్‌పై ఎలాంటి ఆహ్లాదకరమైన వాతావరణం లేకపోగా చెరువుకట్ట సైతం బలహీనపడుతోంది. మినీ ట్యాంక్‌బండ్‌పై లైటింగ్, చిన్నారులకు ఆట వస్తువులు ఏర్పాటు చేయాల్సి ఉండగా నిధులు సరిపోక ఏర్పాటు చేయలేదు. రాత్రిపూట మాత్రం మినీ ట్యాంక్ బండ్ మందుబాబులకు అడ్డాగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మినీ ట్యాంక్‌బండ్‌కు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెరువుకట్టను మరమ్మతు చేసి అభివృద్ధి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



నిరుపయోగంగా మారిన ట్రాక్



కోతకు గురవుతున్న చెరువు కట్ట

కొండగట్టులో కోరుట్ల వాసి ఆత్మహత్యాయత్నం

మల్యాల, జూలై 7: దిగువ కొండగట్టులోని బస్‌స్టాండ్ వద్ద కోరుట్లకు చెందిన ఓ వ్యక్తి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా స్థానిక నాయకులు 108, పోలీసులకు సమాచారం అందించడంతో పాటు ఆసుపత్రికి తరలించారు. కోరుట్ల ప్రకాష్ నగర్‌కు చెందిన వాసాల వేణు అనే వ్యక్తి క్రిమిసంహారక మందు తాగి పడిపోయి వాంతులు చేసుకుంటున్నాడు. మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, స్థానికులు గమనించి డయల్ 100, 108కు సమాచారం అందించారు. దీంతో బ్లూకోల్ట్స్ పోలీసులు సంపత్ అక్కడకు చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. అతన్ని చికిత్స కోసం అంబులెన్స్‌లో జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నట్లు తెలిసింది.

బాలుడిని కొట్టిన ఆయాకు మెమో జారీ

కథలాపూర్, జూలై 7 : మండలంలోని బొమ్మెనలో అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీనాథ్ అనే బాలుడిని చెంపపై కొట్టిన ఘటనలో ఆయా రాజనర్సుకు మెమో జారీ చేసినట్టు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించి ఆలనా, పాలనా చూసుకోవాల్సిన ఆయా బాలుడిని కొట్టి తీవ్రంగా గాయపరిచినట్టు ఐసీడీఎస్ అధికారులతో పాటు తహసీల్దార్, ఎంపీడీఓ, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు బాధితుని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. దీంతో మెట్‌పల్లి ప్రాజెక్ట్ సీడీపీఓ తిరుమలాదేవి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఈ సంఘటనపై ఆయాకు మెమో జారీ చేసి వాంగ్మూలం కోరినట్టు తెలిపారు.

డబ్బులు తీసుకొని పారిపోయిన డ్రైవర్ అరెస్టు



డ్రైవర్ అరెస్టును చూపుతున్న పోలీసులు

జగిత్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): యజమానికి మోసం చేసి డబ్బులతో పారిపోయిన డ్రైవర్‌ను జగిత్యాల పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో సీఐ వేణుగోపాల్ అరెస్టు వివరాలను వెల్లడించారు. హైదరాబాద్ నగరానికి చెందిన ఛైల్ సింగ్ తెలంగాణ ప్రాంతానికి ఫైబ్రోస్ ఎలక్ట్రికల్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్నాడు. తన కంపెనీ లావాదేవీలకు సంబంధించిన విషయంలో ఛైల్ సింగ్ స్వయంగా వెళ్లి కలెక్షన్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రాజస్థాన్ ప్రాంతానికి చెందిన దయరాం సింగ్‌ను ఏడాది క్రితం తన కారు డ్రైవర్‌గా ఛైల్ సింగ్ నియమించుకుని వ్యాపారం చేస్తున్నాడు. గత నెల 26వ తేదీన ఛైల్ సింగ్ నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర పట్టణాల్లో తన కంపెనీకి సంబంధించిన కలెక్షన్ చేసుకుని జగిత్యాలకు చేరుకున్నారు. కారును యావర్ రోడ్డులోని పార్క్ వద్ద పార్కింగ్ చేసి ఛైల్ సింగ్ కలెక్షన్ కోసం వెళ్లి తిరిగి వచ్చేసరికి కారులో ఉన్న డ్రైవర్ దయరాం సింగ్ కనబడలేదు. కలెక్షన్ చేసిన రూ. 15 లక్షల నగదుతో తన డ్రైవర్ దయారాం సింగ్ తనను మోసం చేసి ఉడాయించాడని పోలీసులకు ఫిర్యాదు చేయగా జగిత్యాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఆదివారం జగిత్యాల బస్టాండులో గాలింపులు జరుపుతుండగా అనుమానాస్పదంగా దయారాం పట్టుబడ్డాడు. అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా రూ. 12.10 లక్షలు నగదు, రెండు బిల్ బుక్స్ ఉన్నట్లుగా గుర్తించారు. నగదును స్వాధీనం చేసుకొని, దయారాంను అరెస్టు చేసినట్లు పోలీసులు వివరించారు.

హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం..
మెట్‌పల్లి యువకుడి మృతి



బాసని వంశీ(ఫైల్)

మెట్‌పల్లి, జూలై, 7: మెట్‌పల్లి పట్టణానికి చెందిన బాసని వంశీ(20) అను యువకుడు హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు స్నేహితులు ఆదివారం తెలిపారు. పట్టణానికి చెందిన బాసని రవి, లక్ష్మీ దంపతుల కుమారుడు హైదరాబాద్‌లోని ప్రైవేట్ కళాశాలలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. శనివారం రాత్రి బాలు అను మిత్రునితో కలిసి ద్విచక్ర వాహనంపై అమీర్‌పేట నుంచి మెహిదీపట్నంకు బయలుదేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నగా బాసని వంశీ అక్కడిక్కడే మృతి చెందగా బాలు గాయాలపాలైనాడు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడాని తెలియడంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి.

గోవిందరాజుల స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్

చందుర్తి, జూలై 7: చందుర్తి మండలం సనుగులలోని శ్రీదేవి భూదేవి సమేత గోవింద రాజుల స్వామిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆది శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మా నించారు. గోవింద రాజుల స్వామి ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.

ఈవోను కలిసిన టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు



ఈవోను సన్మానిస్తున్న చంద్రశేఖర్

వేములవాడ కల్చరల్, జూలై 7: వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డిని టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉపాధ్యాయుల చంద్రశేఖర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాజన్న ఆలయ నూతన ఇన్‌చార్జి ఈవోగా బాధ్యతలు స్వీకరించన సందర్భంగా కార్యాలయంలో వినోద్‌రెడ్డిని కలిసి సన్మానించారు.

వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట



చిన్నబోనాలలో కప్పతల్లి ఆట ఆడుతున్న గ్రామస్థులు

సిరిసిల్ల రూరల్, జూలై 7 : సిరిసిల్ల అర్బన్ పరిధిలోని చిన్నబోనాలలో వర్షాలు కురువాలంటూ గ్రామస్థులు ఆదివారం కప్పతల్లి ఆట ఆడారు. గ్రామంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామస్థులు కర్రకు కప్పలను కట్టి డప్పు, వాయిద్యాలతోపాటు డీజే చప్పుళ్ల మధ్య ఇంటింటికి వెళ్లారు. కర్రకు కట్టిన కప్పలకు ప్రజలు నీళ్లు పోస్తూ వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బోల్గం నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న ఆటో యూనియన్ నాయకులు



ర్యాలీగా వచ్చిన ఆటో యూనియన్ నాయకులు

సిరిసిల్ల టౌన్, జూలై 7: సిరిసిల్ల పట్టణం 36వ వార్డు వెంకంపేట ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ, మైసమ్మ తల్లికి యూనియన్ నాయకులు మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక వెంకంపేట చౌరస్తా నుంచి పోచమ్మ, మైసమ్మ దేవాలయాలకు ఆటోలలో ర్యాలీగా వెళ్లారు. పిల్ల పాపలను చల్లగా చూడాలి, వర్షాలు సకాలంలో కురవాలంటూ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు, వార్డు కమిటీ గౌరవ సలహాదారుడు అంబాల మల్లేశం, అధ్యక్షుడు బొల్లి అంబదాస్, ఉపాధ్యక్షులు శేఖర్, మనోహర్, రాజు, శ్రీనివాస్, నజీర్, ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు, పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు టార్పాలిన్ల అందజేత

కోనరావుపేట, జూలై 7 : కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో ఆదివారం టీం చేయూత ఆధ్వర్యంలో టర్పాలిన్ కవర్లను గిరిజన జిల్లా ఐక్యవేదిక అధ్యక్షుడు బానోతు నరేష్ అందజేశారు. మరిమడ్ల గ్రామంలో పెంకుటిల్లు ఉన్న నిరుపేద కుటుంబాలకు వర్షాకాలంలో తడవకుండా కవర్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ నాయక్ ,కుమ్మరి దిలీప్, తిక్కల రాజు, జింక రమేష్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తంగళ్లపల్లి, జూలై 7: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన బోలబత్తిని రాజేశం వారం క్రితం అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నేరేళ్ల నరసింగంగౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాపెల్లి ఆనందం, పొన్నాల పర్శరాం, యూత్ అధ్యక్షులు చుక్క శేఖర్, సుద్దాల కరుణాకర్, బండి పరుశురాం, పయ్యావుల శ్రీను, ఉమా శంకర్, మామిడాల విజయ్, తాటి శివ తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ఘనత కాంగ్రెస్‌దే

జగిత్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కాంగ్రెస్ సర్కారు పెద్దపీట వేస్తోందని కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో జిల్లా ఆర్యవైశ్య విద్యా కుసుమాలకు ప్రతిభా పురస్కార్ - 2024 ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శ్రీవాసవి ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ పబ్బ శ్రీనివాస్, ప్రాజెక్టు కమిటీ కన్వీనర్ మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్‌లలో 2024 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించిన జిల్లా ఆర్యవైశ్య సుమారు 150 మంది విద్యా కుసుమాలకు ప్రతిభా పురస్కార్‌లను నర్సింగ్‌రావు చేతుల మీదుగా అందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు జ్ఞాపికలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్‌రావు మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు.

పోచమ్మకు బోనాలు

● జిల్లాలో ప్రారంభమైన సంబరాలు



సిరిసిల్లలో డప్పు చప్పుళ్ల మధ్య బోనాల ఊరేగింపు

సిరిసిల్ల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): చల్లంగా చూడాలని కోరుతూ తల్లుల దీవెనను కాంక్షిస్తూ ఆషాఢ బోనాల సందడి మొదలైంది. ఆదివారం జిల్లా కేంద్రంలో పోచమ్మ తల్లికి తొలి బోనం సమర్పించుకున్నారు. సిరిసిల్లలోని శాంతినగర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో బోనాల సంబరాలు చేపట్టారు. వివిధ వాడల్లో మహిళలు డప్పుచప్పుళ్ల మధ్య బోనాలతో తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.

గంభీరావుపేటలో..

గంభీరావుపేట :గంభీరావుపేట మండలం నర్మాలలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు పండాలని ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకుంటూ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



సిరిసిల్లలో బోనాలతో వెళ్తున్న మహిళలు ▲



గంభీ ➤ రావుపేటలో..

బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాలి

● ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, కలెక్టర్

వేములవాడ రూరల్, జూలై 7: వేములవాడ రూరల్, మండలంలోని వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారిపై మర్రిపల్లి వద్ద నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జిని త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తోకలిసి మర్రిపల్లి బ్రిడ్జి పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను త్వరితగతిన చేపట్టాలని, వెంటనే బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. వర్ష ప్రభావం ఉన్నందున ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఈఈ సూర్య ప్రకాష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



నాయకులతో మాట్లాడుతున్న ఏఈ

వీర్నపల్లి, జూలై 7: వీర్నపల్లి మండల కేంద్రంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డబుల్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో ఆదివారం గ్రామస్థుల సమక్షంలో సంబంధిత ఏఈ రవళి డబుల్ రోడ్డు కొలతలను నిర్ధయించారు. కొలతలకు అనుగుణంగా పనులు చేపట్టాలని, నాణ్యత పాటించాలని సెస్ డైరెక్టర్ మల్లేశం, బంజారా సంఘం జిల్లా అధ్య క్షుడు సురేష్ నాయక్ గుత్తేదారును కోరారు. తాజా మాజీ సర్పంచ్ పాటి దినకర్, దేవయ్య ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన టీడీపీ శ్రేణులు

సిరిసిల్ల టౌన్, జూలై 7 : హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌కు ఆదివారం సిరిసిల్ల పట్టణం నుంచి తెలుగు తమ్ముళ్లు తరలివెళ్లారు. ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా తెలుగు దేశం జాతీయ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంతో తెలుగు తమ్ముళ్లు చంద్రబాబు నాయుడిని కలవడం కోసం బయల్దేరి వెళ్లారు. ఎన్టీఆర్ భవన్‌కు తరలినవారిలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్‌గౌడ్, టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి, ఆరె మల్లేశం, భైరగోని ప్రవీన్‌గౌడ్, తుమ్మనపెల్లి సత్యం ఉన్నారు.

తంగళ్లపల్లి : టీడీపీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలవడానికి తంగళ్లపల్లి మండలం నుంచి టీడీపీ శ్రేణులు హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి మొట్ట మొదటిసారిగా హైద రాబాద్‌కు వస్తుండగా టీడీపీ జిల్లా నాయకుడు మచ్చ ఆంజనేయులు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు తరలి వెళ్లారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శేఖర్ గౌడ్, కడారి రామ్ రెడ్డి, సత్తయ్య, లక్ష్మణ్ ఉన్నారు.



సిరిసిల్ల నుంచి బయల్దేరిన నాయకులు



తంగళ్లపల్లి నుంచి వెళ్తున్న టీడీపీ నాయకులు

రాజన్న ఆలయంలో భక్తుల ఇబ్బందులు



క్యూలో ప్రమాదకరంగా ఉన్న ఇనుప రాడ్లు

వేములవాడ కల్చరల్, జూలై 7: వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆలయంలోని కోటి లింగాల పక్క నుంచి వచ్చే ధర్మదర్శనం క్యూలైన్ అభిషేక లైన్ వద్ద ఫ్లైఓవర్‌తో భక్తులు అవస్థలు పడుతున్నారు. ఫ్లైఓవర్‌కు ఏర్పాటు చేసిన ఇనుప రాడ్లను వెల్డింగ్ చేయకపోవడంతో భక్తుల దుస్తులు చిక్కుకొని ఇబ్బందులు పడుతున్నారు. క్యూలో ఇనుపరాడ్లను వెల్డింగ్ చేయాలని కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి

ఇల్లంతకుంట, జూలై 7: మధ్యాహ్నభోజన నిర్వాహకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నభోజన నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కోడిగుడ్డుకు రూ.5 చెల్లిస్తోందని, మార్కెట్‌లో రూ.7కు దొరుకుతోందని, ఇలాంటి పరిస్థితులలో నిర్వాహకులు తీవ్రంగా నష్ట పోతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ .10వేల వేతనం చెల్లించాలని, నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని కోరారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నభోజన నిర్వాహకులు అప్పలపాలయ్యారని, వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. సమావేశంలో నాయకులు రాజవ్వ, జుబేదా, దేవవ్వ, ఐలవ్వ, సుశీల, లావణ్య, లత, కనుకవ్వ, గౌరవ్వ, లక్ష్మీ, ప్రమోద, బాలలక్ష్మి, దేవలక్ష్మి పాల్గొన్నారు.

నరసింహుడి సన్నిధిలో పూజలు

ధర్మపురి, జూలై 7: ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని జన గామ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి రవీందర్‌శర్మ కుటుంబ సభ్యులు ఆదివారం సందర్శించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం వేదపండితులు, అర్చకులు, సిబ్బంది వారికి స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్చ రణల మధ్య ముఖ్య అర్చకులు నంబి నరసింహమూర్తి వారిని ఘనంగా ఆశీ ర్వదించారు. ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ వారికి స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు బహూకరించి ఘనంగా సత్కరించారు. ఆలయ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు అశ్విన్ కుమార్, అభిషేక్ పౌరో హితులు సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

● **కొండగట్టు అంజన్న సేవలో..**

మల్యాల: జనగామ జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి రవీందర్ శర్మ ఆదివారం కొండ గట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా వచ్చిన జడ్జి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

సమస్యల పరిష్కారం కోసమే రెండు రాష్ట్రాల సమావేశం



మాట్లాడుతున్న కనమేని చక్రధర్‌రెడ్డి

ముస్తాబాద్, జూలై 7 : సమస్యలను కొలిక్కి తెచ్చేందుకు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగిందని, దానిపై విష ప్రచారం తగదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కనమేని చక్రధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తెర్లుమద్దిలో సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీన విషయంలో బీఆర్ఎస్ హయాంలో కొలిక్కి రాలేదన్నారు. ఐదేళ్లలో రాష్ట్ర సమస్యలను బీఆర్ఎస్ పరిష్కరించలేకపోయిందన్నారు. స్వార్థ రాజకీయాలకోసం ఆరాటం తప్ప ప్రజలకు చేసేందేమీ లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ పాలన తీరుతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజా పాలన తీరుతోనే లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాలేదని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలకు మంచి చేసే దిశగా రేవంత్‌రెడ్డి ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సైతం కాంగ్రెస్‌లో చేరడంపై బీఆర్ఎస్ నాయకులు తప్పు తీస్తున్నారని, గతంలో మీరు చేసేందేమిటని ప్రశ్నించారు. మాజీ సర్పంచ్ కలకొండ కిషన్‌రావు, కాంగ్రెస్ నాయకులు ఎడమల చంద్రశేఖర్‌రెడ్డి, ధర్మేందర్, విష్ణు, చిట్నేని అంజనేయరావు, పుట్ట శ్రీనివాస్, ఏనుగు వేణు, దేవయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు



వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట, జూలై 7: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993-1994 పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన మిత్రులు ఒక చోట చేరి సందడి చేశారు. చదువులమ్మ ఒడిలో ఆడిపాడిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. యోగ క్షేమాలను తెలుసుకున్నారు. నాటి గురువులు ఆనందచారి, నాగేంద్రం, మధుసూదన్, నర్సింగరావును సన్మానించారు.

వేములవాడ కల్చరల్: వేములవాడ మండలంలోని ఆగ్రహారంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో 1984-85 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. గత 39 సంవత్సరాల తరువాత తిరిగి ఒకే వేదికపై కలిశారు. వివిధ రంగాల్లో ఎక్కడెక్కడో స్థిరపడి సుదూర ప్రాంతాల నుంచి వచ్చి అందరూ ఒక చోట కలుసుకుని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మన్నాన్, దేవరాజు, శంకర్, ఊరడి రాంరెడ్డి, రాము, రాజశేఖర్, శ్రీనివాస్, శ్రీధర్ యాదవ్, రమణ, దేవిప్రసాద్, కృష్ణారావు, రవి, రాజు, శ్రీనివాస్, దేవేందర్‌లు ఉన్నారు.

క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

కోనరావుపేట, జూలై 7: క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోనరావుపేట మాజీ జడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. కోనరావుపేట మండలం వెంకట్రావుపేటలో మండలస్థాయి క్రికెట్ టోర్నీలో సిద్ధిక్, గణేష్ టీములు గెలుపొందగా ఆదివారం బహుమతి అందజేశారు. యువకుత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మంతెన సంతోష్, దేవరకొండ చారి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష ఎమ్మెల్యేలను చేర్చుకోవడంపైనే సీఎం దృష్టి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రతాప రామకృష్ణ

వేములవాడ టౌన్, జూలై 7: రాష్ట్రంలోని ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంలో ఉన్న దృష్టి సీఎం రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలపై లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ విమర్శించారు. వేములవాడ పట్టణంలోని స్థానిక భీమేశ్వర గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అవలంబించిన తీరునే ఇప్పటి ముఖ్యమంత్రి అనుసరిస్తున్నారన్నారు. కేసీఆర్ అవలంబించిన తీరుతో ప్రజలు విసుగెత్తి కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సైతం కేసీఆర్‌ను అనుసరిస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలు అంతా గ్రహిస్తున్నారని, బీఆర్ఎస్‌కు పట్టించిన గతినే కాంగ్రెస్‌కు తిరిగి ఇస్తారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలలు గడిచిపోతున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా కాలం వెల్లదీస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వకుండా వారిని లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు కాంగ్రెస్ వైఖరిని గమనిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ కంటే ఎక్కువగా ఎన్నికల్లో హామీలు ఇచ్చి మర్చిపోయిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. మంగళవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ వేములవాడ ప్రాంత ప్రజలను కలిసేందుకు వస్తున్నారని, ఈ క్రమంలో కృతజ్ఞత సభకు, వేములవాడ పట్టణంలోని పలు కుల సంఘాల భవన ప్రారంభోత్సవాలకు హాజరవుతారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బీజేపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బీజేపీ దళిత మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోల కృష్ణస్వామి, పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్‌బాబు, సత్తయ్య గంగాధర్, సత్యం ఉన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



ఇల్లంతకుంటలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట, జూలై 7: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు గొల్లపల్లి, బొప్పాపూర్, దుమాల, అల్మాస్‌పూర్, కోరుట్లపేట, వెంకటాపూర్, నారాయణపూర్ తదితర గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఆ సంఘం నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకు ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లును ప్రవేశ పెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు శ్రీనివాస్, చంద్రయ్య, నర్సయ్య రాజయ్య, ఎల్లయ్య, బాలయ్య నారాయణ, నర్సింలు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఇల్లంతకుంటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో ఎమ్మార్పీఎస్ జెండాను రాష్ట్ర నాయకుడు గుండేటి రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, మానవతా ఉద్యమాలతో 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ప్రజలతో మమేకమైందన్నారు. అనేక కుట్రలను, ఆటుపోట్లను అధిగమించి నిబడిందంటే మందకృష్ణ మాదిగ గొప్పతనమేనన్నారు. మాదిగ జాతి హక్కుల కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ రాబోయే రోజుల్లో మరింత బలపడుతుందన్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తడకపెల్లి భూమయ్య, రాగటి దేవదాసు, పసుల వెంకటి, సావనపెల్లి రాకేష్, బదుగు లింగం, మాంకాలి అమర్, మంద అనీల్‌కుమార్, బెజ్జంకి శ్రీనివాస్, రవి, పర్శరాములు, లక్ష్మన్, అంజి, బ్రహ్మం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గంబీరావుపేట: గంబీరావుపేట మండలం శ్రీగాథ గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలతోపాటు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పుట్టిన రోజును ప నిర్వహించారు. నాయకులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కత్తుల పెదబాబు, స్టీఫెన్, సుదర్శన్, ప్రవీణ్, స్వామి ఉన్నారు.